
విజయం
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 08
అక్షర సమరానికి నాంది..
గురువారం / జూన్ 01 / 2023
https://vijayamdaily.com



# ఉద్యమ ద్రోహి దిండిగల..!



- మంత్రి వ్యాఖ్యలను సమర్థించడం సిగ్గుచేటు
- నీ పదవి కోరం కనకయ్య బిక్ష
- ఉద్యమకారులపై కేసులవుతున్న నోరు మెదపని లీడర్ మీరు
- షాడో ఎమ్మెల్యే కు ప్రతి సవాల్ ఇసురుతున్నాం
- భూకబ్జాలపై అఖిలపక్షంతో చర్చకు కూర్చుందాం
- తేదీ సమయం మీరే చెప్పాలి
- పేరుకే ఎమ్మెల్యే పెత్తనం అంతా షాడో ది
- విలేకరుల సమావేశంలో కోరం కనకయ్య అనుచరులు ఫైర్

(ఇల్లెందు-విజయం న్యూస్)

జిల్లా గ్రంధాలయ చైర్మన్ దిండిగల రాజేందర్ ఉద్యమ ద్రోహి అంటూ ఉద్యమకారుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు ఆరోపించారు. ఈ మేరకు బుధవారం కోరం కనకయ్య క్యాంప్ ఆఫీసులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉద్యమకారులపై షాడో ఎమ్మెల్యే కేసులు బనాయిస్తున్న చూస్తూ మౌనవ్రతం వహించిన ఉద్యమకారుడని ఎద్దేవా చేశారు.

వివరాలు 02లో..




## పశువుల కోసం

# సండ్ర దాతృత్వం..

- ఖమ్మంలోని 11 గోశాలలకు పశుగ్రాసం వితరణ
- 150 ట్రక్కుల పశుగ్రాసంను తరలించిన ఎమ్మెల్యే సండ్ర
- ర్యాలీని ప్రారంభించిన ఎంపీ గాయత్రి రవి, ఎమ్మెల్యే సండ్ర

(సత్తుపల్లి/ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

మూగజీవాలకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మహాలక్ష్మి దంపతులు దాతృత్వం చాటుకున్నారు. ఖమ్మంలోని 11 గోశాలలకు పశుగ్రాసంను అందించేందుకు గాను సత్తుపల్లి నియోజకవర్గంలోని పరిసరాల్లో లభించే వరిగడ్డిని సేకరించిన సండ్ర వెంకటవీరయ్య తన స్వంత డబ్బులతో గోశాలలకు పశు గ్రాసాన్ని వితరణ చేశారు. గత నాలుగేళ్లుగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఖమ్మంలోని పలు గోశాలలకు పశుగ్రాసం పంపిస్తున్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా 150 ట్రాక్టర్ల టక్కులలో సత్తుపల్లి నియోజకవర్గం నుంచి ఖమ్మం తరలించారు. ముందుగా సత్తుపల్లి నియోకజవర్గ పరిధిలో ట్రాక్టర్ల ర్యాలీని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, అదనపు కలెక్టర్ మధుసూదన్, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గోశాలలో నిర్వహించిన గోపూజలలో పాల్గొన్నారు. మూగ జీవాలకు పశుగ్రాసాన్ని వితరణ చేయడం గొప్ప అనుభూతిని కలిగిస్తుందని తెలిపారు.

వివరాలు 02లో..

# అంబరాన్ని తాకేలా సంబురాలు చేయాలి

## నగరపాకల సంస్థ సమావేశంలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సంబురాలు అంబరాన్ని తాకేలా నిర్వహించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ మున్సిపల్ సమావేశ మందిరంలో జూన్ 2 నుండి 21 రోజుల పాటు నగరంలో దశాబ్ధి వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ కలసి మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి వేడుకలను 21 రోజుల పాటు నిర్వహించే విధంగా రోజువారీ కార్యక్రమాలను రూపొందించిందన్నారు. ఈ సందర్భంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదిఏళ్లుగా సాధించిన విజయాలను ఇంటింటికీ తీసుకువెళ్లేలా రూపొందించిన ప్రణాళికను ఆయన నివేదించారు. తెలంగాణా రాష్ట్రము ఆవిర్భవించి తొమ్మిది ఏళ్ళు పూర్తి చేసుకుని పదో ఏట అడుగిడుగుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వము జూన్ 2 నుండి 22 వరకు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమేనని ఈ క్రమంలోనే దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లను ఆయా డివిజన్ల కార్పొరేటర్‌లు అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

వివరాలు 02లో..

# పశువుల కోసం సంద్ర దాతృత్వం



**మొదటి పేజీ తరువాయి..**

భారతీయ సంస్కృతిలో గోమాతను దేవతగా భావిస్తారని, గో సేవ ఎంతో గొప్ప కార్యక్రమమని వాటికి సేవ చేసుకునే భాగ్యం పశుగ్రాస వితరణతో కలగడం గొప్ప అనుభూతిని కలిగిస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఖమ్మంలోని 11 గోశాలలకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి 150 ట్రాక్టరు ట్రక్కుల పశుగ్రాసాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అందజేసారు. ఖమ్మంలోని టేకులపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి గోశాల వద్ద రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, అదనపు కలెక్టరు మధుసూదన్, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య దంపతులు గోపూజ నిర్వహించి పశుగ్రాసాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ నోరు ఉండి మాట్లాడగలిగే ప్రతి జీవికి ఏదో రకంగా సహాయం అందుతున్న తరుణంలో నోరులేని మూగజీవాలకు సహాయం అందించాలనే సంకల్పంతో సత్తుపల్లి నియోజకవర్గ రైతులు సహకారంతో ఐదు ఏళ్ల నుండి గోశాలలకు పశుగ్రాసాన్ని వితరణ చేస్తున్నామని అన్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా 120 కిలోమీటర్ల నుండి ఖమ్మంకు 150 ట్రాక్టర్ల ట్రక్కుల పశుగ్రాసాన్ని ఆనందించేందుకు రైతులు పిలుపు మేరకు స్వచ్ఛందంగా సహకరించారన్నారు. రైతుల జీవితంతో ముడిపడి ఉన్న గోసంపదని రక్షించాలి, గోవును పూజించాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గోదావరి వరదల కారణంగా సర్వస్వం కోల్పోయిన వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అన్ని విధాల సహాయం అందిస్తే, నోరులేని మూగజీవాలకు పశుగ్రాసం కొరత ఏర్పడడంతో, గోవులకు సహాయం అందించాలని ఆ రోజుల్లో పిలుపునిస్తే వందల సంఖ్యలో పశుగ్రాసం దొరకని సమయంలో కూడా రైతులు పెద్ద సంఖ్యలో భద్రాచలం గోశాలలకు పశుగ్రాసాన్ని అందించామన్నారు. కరోనా వంటి కష్టకాలంలో కూడా గోశాలకు పశుగ్రాసాన్ని అందించి చేయూతని ఇచ్చామన్నారు.



## ఘనంగా తాతామధు జన్మదిన వేడుకలు

### ఖమ్మంలో అన్నదానం

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఖమ్మం జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పుట్టినరోజు వేడుకలు.. నేడు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా యువజన అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల లోని మాతా శిశు కేంద్రం వద్ద 300 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా యువజన జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ: ఒక సాధారణమైన కుటుంబంలో జన్మించి ఉన్నతమైన విద్యను అభ్యసించి అంచలంచలుగా ఉన్నతమైన స్థానానికి ఎదిగి, ఎంతోమంది నిరుపేదల విద్యార్థులకు చేయూతనిస్తూ పేదలకు సాయం అందించే తాత మధుసూదన్ అనది కాలంలోనే ఎమ్మెల్సీగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా జిల్లా ప్రజలకు ఆత్మీయుడిగా చేరువయ్యారని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు ఘనవిజయం సాధించే విధంగా వారికి భగవంతుడు శక్తి ప్రసాదించాలని ప్రార్థించినట్లు వారు తెలియజేశారు. యువజన అధ్యక్షుడు కృష్ణ చైతన్య వెంట ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, అశ్విని, లింగాల రవికుమార్, తాతా మధుసూదన్ పిఎ. సుమంత్, సోషల్ మీడియా వారియర్ సద్దాం షేక్, అభయం స్వచ్ఛంద సంస్థ మాధవి రెడ్డి శ్రీదేవి, యువజన విజేత, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ ద్రోహి దిండిగల..!

**మొదటి పేజీ తరువాయి..**

పదవికి అనర్హుడైన పదవి ఇప్పిచ్చిన ఘనత కోరం కనకయ్యకే దక్కిందన్నారు. ఉద్యమకారులకు కోరం కనకయ్య పెద్దపీట వేశారన్నారు. దిండిగలకు గ్రంథాలయం తనకు మార్కెట్ కమిటీ చైర్మన్గా ఇచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అంతేకాదు ఉద్యమకారులకు పార్టీ పదవులు ఇచ్చి గౌరవించిన వ్యక్తి కోరం కనకయ్య అన్నారు. ఉద్యమకారులపై కేసులు బనాయించి పీడిస్తున్న ఏకైక వ్యక్తి షాడో ఎమ్మెల్యే అని అన్నారు. భూ కబ్జాలు, దండాలు ,చందాలు విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నది నియోజవర్గ ప్రజలకు తెలుసు అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్గా పదవి కాలం ముగిసిన ఇంకా ప్రోటోకాల్ వాడుకోవడం అధికార దుర్వినియోగమేనని ఆరోపించారు. కోరం కనకయ్య పై ఆరోపణలు చేసే ముందు మీ చరిత్ర ఏంటో తెలుసుకోవాలని సూచించారు. ప్రతిచోట చదువుకున్న వాళ్ళం చదువుకున్న వాళ్లమని చెప్పుకుంటూ చదువురాని మూరు?లుగా వ్యవహరిస్తున్నారు అన్నారు. కోరం కనకయ్య హయాంలో 1500 కోట్లు ఇల్లందుకు నిధులు రాబట్టాడు అన్నారు. అభివృద్ధి కోసం పార్టీ మారాడని తెలిపారు ప్రజలకు ప్రామిస్ చేసి పార్టీ మారిన చరిత్ర మీది అని సూటిగా చెప్పారు. షాడో ఎమ్మెల్యే కారణంగా ఎమ్మెల్యేకు టికెట్ వచ్చే అవకాశం లేదన్నారు. ఇప్పటికైనా అవాకులు చివాకులు పేలుస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బోళ్ళ సూర్యం, పత్తి రంజిత్, స్వప్న ,ధనుంజయ్ సువర్ణపాక సత్యనారాయణలు మాట్లాడారు. ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## అంబరాన్ని తాకేలా సంబురాలు చేయాలి

**మొదటి పేజీ తరువాయి..**

జూన్ 2వ తేదీన నుండి జరుగనున్న ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనాలని సూచించారు. ఇలాంటి అవకాశం మనకు దక్కడం గర్వకారణమన్నారు. మనకు వచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తొమ్మిదేళ్లుగా జరిగిన ప్రగతి కొండంత అని కానీ మనం చెప్పుకునేది గోరంత అని ఆయన చెప్పారు. మీ డివిజన్ ల పరిధిలో జరిగే ప్రతి కార్యక్రమంలో వెయ్యి మందికి పైగా హాజరుకావాలని, ప్రతి కార్యక్రమంలో శాఖహార, మాంసాహార భోజనాలు తప్పక ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఖమ్మంలో జరిగిన అనేక అభివృద్ధి పనుల నాడు - నేడు పోస్టర్ను మంత్రి ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలు ఖమ్మం మున్సిపల్ పరిధిలో ఘనంగా జరుపుకోవాలని కార్పొరేటర్ లు, స్థానిక ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి విజయవంతం చేయాలనీ కోరారు. మున్సిపల్ పరిధిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసేవిధంగా డాకుమెంటరీ చేయాలనీ అన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### -ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి

**(కూసుమంచి-విజయంన్యూస్)**

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా పటిష్టంగా నిర్వహించాలని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. బుధవారం పాలేరు బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో అధికారులతో దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై ఆయా శాఖల అధికారులుతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కెసిఆర్ నేత్రుత్వంలో తెలంగాణ అభివృద్ధి సాధించ్చిందని, విజన్ ఉన్న ముఖ్య మంత్రి అన్నారు. 9ఏళ్ల కాలంలో అభివృద్ధి ఫలాలు ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ క్రమ ంలో ప్రభుత్వం రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాలను 21 రోజులపాటు నిర్వహించుటకు నిర్ణయించిందని, రోజువారి కార్యక్రమాలు సూచించిందని అన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ, అమరుల సంస్మరణ, గ్రామపంచాయతీ అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ తీర్మానం చేయాలి, మౌనం పాటించాలి, 9వ హరితహారం కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టాలని, ప్లాంటేషన్ స్థలాలను గుర్తించి, ప్లాంటేషన్ ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. మంచి నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు.ప్రభుత్వం నుంచి నిధులు రాకున్నా సొంతంగా మంజూరి చేస్తామన్నారు. ఎవ్వరికి ఏ సమస్య వచ్చినా పరిష్కారం చేస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమలు అన్ని శాఖలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీ బస్వారెడ్డి, ఐబీ ఈఈ వెంకటేశ్వర్లు, డీప్యూటీ డిమ్హెచ్ వో రాంబాబు, వ్యవసాయశాఖ ఏడీ విజయచంద్ర, తిరుమలాయపాలెం ఎంపిడిఓ, సీడీపీఓ బాలత్రిపుర సుందరి,ఆర్ డబ్ల్యూఎస్ఈఈ, ఎఫ్ఆర్వో సురేష్, కూసుమంచి ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి, ఎంఈవో రామాచారీ తమ శాఖల ద్వారా చేపట్టానున్న కార్యాచరణ వివరించారు. కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్, ఆత్మ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- నిత్యం ప్రజల్లో ఉండేందుకు ప్రయత్నం చేయాలి
- కారేపల్లిలో కాంగ్రెస్ శ్రేణులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ దిశానిర్దేశం



(కారేపల్లి-విజయంన్యూస్)

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కర్ణాటక తరహాలో వన్ సైడ్ వార్ అన్నట్లుగా భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ జోస్యం చెప్పారు. వైరా నియోజక వర్గం కారేపల్లి మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారు కాంగ్రెస్ నిర్వహించబోయే కార్యక్రమాల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచనల మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ సిద్ధాంతాలను చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలని సూచించారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ ప్రకటించిన మూడు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలని తెలిపారు. రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలు, యూత్ డిక్లరేషన్, పీపుల్స్ మార్చ్ ముగింపు సభ విజయోత్సవం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీల్లో పాల్గొనే వారు జూన్ నెల 17 వరకు 7661899899 నంబర్ కి మిస్డ్ కాల్ ఇచ్చి తమ పేరును నమోదు చేసుకోవాలని, జూన్ 18న ఆన్ లైన్ పరీక్ష జరుగుతుందని సూచించారు. దీన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా జూన్ 20 న లేదా 25 న ఖమ్మం జిల్లాలో భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ ముగింపు సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందుకు గ్రామ స్థాయిలో కార్యాచరణ మొదలు పెట్టాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ ఎస్టీ నియోజక వర్గాల్లో లీడర్ షిప్ డెవలప్ మెంట్ మిషన్ ని ఏర్పాటు చేసిందని తెలిపారు. తద్వారా ఎస్సీ ఎస్టీ యూత్ ను రాజకీయాలలో చైతన్య పరిచి తద్వారా వారిలో కాంగ్రెస్ పార్టీకి వారిని చేరువ చేసే విధంగా ఆ కమిటీ పని చేస్తుందని అన్నారు. మద్దినేని రమేష్ గారిని వైరా నియోజకవర్గ కన్వీనర్ గా నియమించడం జరిగింది అని అన్నారు. వారు ప్రతి మండలం లోఎల్ డీఎం ద్వారా మండల టీం లను,విలేజ్ టీం లను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు, వైరా నియోజకవర్గ పి సి సి సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు,ఖమ్మం నియోజకవర్గ పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరబద్రం,ఖమ్మం మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు మండల కాంగ్రెస్ నాయకులు,మండల అనుబంధ సంఘ అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ కమిటి నాయకులు రెండవ సారి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గా ఎన్నికైన శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని ఘనంగా సన్మానించినారు.



# సీఎంను కలిసిన తాతామధు

## తాతామధుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ ని ప్రగతి భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెంట వారి కుమారుడు ఇటీవల న్యూయార్క్ లో గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకున్న తాతా భార్గవ్ ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తాతా మధుసూదన్ కుమారుడు తాత భార్గవ్ ని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.



# రైతు బంధు జిల్లా కమిటీకి మందడపు రాజీనామా

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మలకు రాజీనామా అందజేత
- పొంగులేటి శీనన్న బాటలో కొనసాగుతానని వెల్లడి

(ఖమ్మం-విజయంన్యూస్):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రైతుబంధు జిల్లా కమిటీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు మందడపు తిరుమలరావు పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయ నిర్మలకు తన రాజీనామా పత్రాన్ని బుధవారం అందజేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 1 నుంచి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన వర్గంలో పనిచేస్తున్నారు. అప్పటి నుంచి బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్నారు. రైతు రుణమాఫీ, కౌలు రైతులకు ఆసరా కల్పించకపోవడం, సాగునీటి సరఫరాలో విఫలం, వ్యవసాయ యంత్ర పరికరాలపై సబ్సీడి అందించడంలో నిర్లక్ష్యం, అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడంలోనూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రైతులకు సరైన న్యాయం చేయలేని ప్రభుత్వం ఇచ్చిన ఈ పదవిలో కొనసాగడం ఇష్టం లేక రాజీనామా చేసినట్లు వివరించారు. సబ్బండ వర్గాల ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి బాటలో కొనసాగేందుకు నిర్ణయించుకున్నట్లు ఈ సందర్భంగా తిరుమలరావు తెలిపారు.

# 18 ఏళ్లు పైబడిన బాలికలందరికి ఎలక్ట్రిక్ స్కూటర్లు

## కాంగ్రెస్ మాటిస్తే అమలు చేసి తీరుతాం

## హాత్ సే హాత్ జోడో యాత్రలో మాజీమంత్రి సంభాని



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

సత్తుపల్లి నియోజకవర్గంలో 52వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా బుధవారం పెనుబల్లి మండలంలో పాత కారాయిగూడెం గ్రామంలో జరిగిన ఈకార్యక్రమంలో ప్రజలు బ్రహ్మరథం పట్టగా మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన చార్జిషీట్ని ప్రజలకు అందిస్తూ ఈ క్రింది విధంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎన్నికల సమయంలో దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తామని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్లు కావస్తున్న ఇప్పటకీ అమలు చేయకుండా ప్రజలను దగా చేసింది బిఆర్ఎస్ పార్టీ... దళితుబంధు పేరుతో దళితుల ఓట్లకోసం రూ.10లక్షల ప్రకటించి అరకొరగా ఇచ్చి దళితులను మోసం చేస్తున్నారన్నారు. నిరుద్యోగ భృతి, రైతులకు పంట రుణాలమాఫీ వంటి హామీలు ఇచ్చి నెరవేర్చలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే..రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ప్రతి ఇంటికి, ఒకేసారి రైతు రుణమాఫీ రూ. 2 లక్షలు. వైద్యం కోసం కుటుంబానికి సంవత్సరానికి ఉచితముగా 5 లక్షలు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతీ నెలా రూ. 4000 నిరుద్యోగ భృతి చెల్లింపు చేస్తామన్నారు. 18 ఏళ్ల పైబడిన బాలికలకు ఎలక్ట్రిక్ స్కూటర్లను అందజేస్తామన్నారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెలికాని రాజబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్ నాయుడు, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసార చంద్రశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వడ్లమూడి కృష్ణయ్య, నున్నా సురేష్, గంపా సోమయ్య, పాలెం బాబయ్య, వంకాయలపాటి మురళి, కాంతారావు, మరేశ్వరావు,గద్దె శ్రీను, కర్రి సత్యనారాయణ, చిలుకబత్తుల చెన్నారావు, వెలగపూడి వసంతరావు, జిల్లెళ్ల నరసింహస్వామి, ఇజ్జగాని నాగేశ్వరరావు, బెల్లంకొండ సీతారాములు, గోగినేని రమేష్, మేకతొట్టి కాంతయ్య, శ్రీరంగనిలయం రవి, దేవేంద్ర బాబు, మామిళ్ళ వెంకటేశ్వర్లు, రామకృష్ణ రెడ్డి ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రం సంక్షేమంతో వర్ధిల్లాలంటే కాంగ్రెస్తోనే సాధ్యం

**ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడమే ఏకైక ఎజెండ**
**ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన పార్టీ కి ఓ అవకాశం ఇవ్వండి**
**నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

**(ఖమ్మం నగరం-విజయంన్యూస్)**

స్వరాష్ట్రం సంక్షేమంతో వర్ధిల్లాలి అంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. బుధవారం హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రఘునాథపాలెం మండలంలో జింకల తండా చింతగుర్తి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఉద్యమ లక్ష్యాలను నెరవేర్చకుండా దశాబ్ది ఉత్సవాల పేరిట హంగామా సృష్టించడం



సిగ్గుమాలిన చర్య అని దూషించారు. రాష్ట్రంలో ఏ వర్గం వారిని ఆదుకున్నారో టిఆర్ఎస్ శ్రేణులు చెప్పాలని డిమాండ్ చేశారు. దళితుల దళిత బంధు ఓ దగా బందు అని దళిత బంధు పేరుతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎత్తేసారని దళితులకు మూడు ఎకరాలు ఇస్తానన్న భూమి ఇవ్వకుండా మోసం చేశారని గుర్తు చేశారు. ఉద్యమకారులను, అమర వీరుల కుటుంబాలను అవమానపరిచి భూ కబ్జాదారులకు రియాల్టర్లకు మంత్రి పదవులు కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో కొన్ని తరాలకు తీరని అక్రమాలు చేశారని ఆరోపించారు. కర్ణాటక గెలుపు జీర్ణించుకోలేక దాన్ని మభ్య పెట్టడానికే 2000 రూపాయల నోటు రద్దు అంశం తెరపైకి తెచ్చారని విమర్శించారు. తెలంగాణలో కేసీఆర్ దేశంలో మోడీ అసలు రంగు బయట పడుతోందని వారు ఇంటికి పోయే రోజులు దగ్గరలోనే పడ్డాయని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరు పునరాలోచించాలని తెలంగాణ ఇచ్చిన పార్టీకి అవకాశం ఇచ్చి సోనియమ్మ కలలు కన్నా తెలంగాణ సాధన కు కృషి చేయాలని అన్నారు. రఘునాథ పాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ గారు, సత్యం బాబు , మారం కరుణాకర్ రెడ్డి గారు, కొంటేముక్కుల నాగేశ్వరరావు గారు ఏలూరి రవికుమార్ గారు, వసీం, యశ్వంత్, నాని, జింకలతండ గ్రామ నాయకులు దారావత్ సక్రు, లక్పతి, రామారావు, వెంకన్న, చింతగుర్తి గ్రామ నాయకులు ఆలస్యం సూరయ్య, భూక్యా వెంకన్న, ఆలస్యం లక్ష్మయ్య, కోటయ్య, రవి, సురేష్, రామకృష్ణ, తది తరులు పాల్గొన్నారు.

## లాల్ సింగ్ తండాలో వైభవంగా విగ్రహ ప్రతిష్ట

**(కూసుమంచి-విజయంన్యూస్)**

లాల్ సింగ్ తండా గ్రామంలో వైభవంగా ప్రతిష్ట కార్యక్రమం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లాల్ సింగ్ తండా గ్రామములో నూతనముగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ముత్యాలమ్మ నాభిశిల, బొడ్రాయి, పోతురాజు, శిఖర కలశశిలా, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు మహా వైభవంగా ఆగమ శాస్త్రోక్తముగా వేద పండితులు శ్రీ వీర వేంకట రామ వేద పాఠశాల గురువు శతాధిక ప్రతిష్టాచార్యులు బ్రహ్మశ్రీ దోనోజు పరిపూర్ణాచార్యులు వారి శిష్య బృందం చే త్రయాహ్నిక దీక్షతో ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ వెంకట్, తండా వాసులు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరుగుతున్నాయి. ఈ వేడుకలకు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. అభిషేకాలు చేశారు. హెూమాల్లో దంపతులు హాజరైయ్యారు. మాలదారణ స్వాములు పాల్గొన్నారు.





## అనుచరుడుని పరామర్శించిన మాజీమంత్రి సంభాని

**(తిరుమలాయపాలెం-విజయంన్యూస్)**

ఉమ్మడి ఖమ్మంజిల్లా సంభాని యువసేన అధ్యక్షులు షేక్ నజీర్ తండ్రి సంభాని ప్రధాన అనుచరుడు షేక్ కరీం కి ఇటీవల శస్త్రచికిత్స జరుగగా బుధవారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని జింకలగూడెం గ్రామంలోని వారి స్వగృహానికి మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ వెళ్లి పరామర్శించి, ఆరోగ్య విషయంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు, జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, స్టేట్ ఎస్సీసెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, షేక్ గోరెమియా షేక్ నజీర్, పోతురాజు నరేంద్ర షేక్ సైదా తదితరులు ఉన్నారు.

## ఆపదలో అండగా..

**ములుగు/నూగురు వెంకటాపురం/మే 31/అక్షరం న్యూస్)**

ప్రమాదానికి గురై ఆపదలో ఉన్న వ్యక్తికి అతడి స్నేహితులు అండగా నిలిచారు. వెంకటాపురం మండల పరిధిలోని రంగరాజపురం కాలనీ రాయవరపు సురేష్ కొద్ది రోజుల క్రితం కారులో ప్రయాణిస్తుండగా ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో సురేష్ తీవ్రంగా గాయల పాలయ్యాడు. తమ స్నేహితుడికి ప్రమాదం జరిగి ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన స్నేహితులు అతడికి అండగా నిలిచారు. స్నేహితుడి కోసం క్రికెట్ జట్టు 44,600 రూపాయలను కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. చింతూరి రోహిత్,బేతంచెర్ల నాగరాజు, కుడుముల వంశీ,గగ్గురి అనిల్,బిసి మరిగుడెం పంచాయతీ కార్యదర్శి కుంజ సురేష్,కోలా పృధ్వి,కొప్పుల సాయి,బట్టి విజయ్, కొయ్యల నటరాజ్,అఖిల్ రాఘవ,శశి కుమార్,నిఖిల్, బబ్లు, బన్నీ పాల్గొన్నారు.



## యాసం రాజు సంఘ సభ్యుడే..

### తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్

**ములుగు/నూగురు వెంకటాపురం/మే 31(విజయం న్యూస్):**

యాసం రాజు తుడుం దెబ్బ సంఘం నాయకుడేనని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ అన్నారు. గిరిజన ఇసుక సొసైటీ విషయంలో వ్యక్తిగత విభేదాలతో జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకుడు రాజును సంఘం నుండి తొలగించామని పత్రికా ప్రకటన చేయడం, ప్రచార మాధ్యమాల్లో పోస్ట్ చేయడం సంఘ నిబంధనలకు విరుద్ధమని బుధవారం ప్రకటనలో తెలిపారు. నాయకులందరూ క్రమశిక్షణ పాటించాలన్నారు. సంఘ నిబంధనలను ఉల్లంఘించడం సరికాదన్నారు. గిరిజనేతరులతో పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించి జాతి మనుగడకై ఉద్యమాలు చేయాలన్నారు. అంతేగాని వారి కుట్రలో బలహీన పడుద్దని నాయకులకు సూచించారు. సంఘంలోని నాయకులందరూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని, నిబంధనలు, క్రమశిక్షణ పాటించాలని ఆదేశించారు.





## ఘనంగా తాతా మధుసూదన్ జన్మదిన వేడుకలు

**ఏన్కూరు. మే 31 (విజయ న్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ జన్మదిన వేడుకలను బుధవారం మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, గార్లఒడ్డు దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ భుక్యా చందులాల్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్యా లాలు నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షులు పూర్ణ కంటి మైసరావు,సర్పంచులు భుక్యా శివ నాయక్,, గుగులోత్ ప్రసాద్, బానోత్ వీరభద్రం సోసైటి డైరెక్టర్లు మాళోత్ భామణ, పులబాల నర్సింహారావు, నాయకులు భూక్య బాలాజీ, చందమామ నరసింహారావు జెర్రీపోతుల సుందర్ రావు, చింతనబోయిన సీతారాములు, బత్తిని కొండయ్య, కడియాల సుధాకర్,రాచబంటి వీరభద్రం, బట్టు హనుమంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## దశాబ్ది పండుగ సమీక్ష సమావేశం..

**ములుగు/నూగురు వెంకటాపురం/మే31(విజయం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రం అవతరణ దశాబ్ది ఉత్సవాలపై మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఎంపీడీవో అడ్డూరి బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి అరవింద్ రెడ్డి మాట్లాడారు. 21 రోజుల పాటు జరిగే ఉత్సవాలను పండుగల నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామంలో ఈ వేడుకలను నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రం ఏర్పాటైన దశాబ్దం కాలంలో జరిగిన అభివృద్ధిని అన్ని శాఖల అధికారులు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యురాలు పాయం రమణ, ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్, తహశీల్దార్ అంటి నాగరాజు, ఎంపీఓ, పలు శాఖలకు సంబంధించిన అధికారులు, సర్పంచులు, ఎంపీటీసిలు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి



**బిఆర్ఎస్ పార్టీ యొక్క పరిపాలనలో మహిళలకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయింది**

**మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దొడ్డ అరుణ**

(ఖమ్మం-విజయంన్యూస్): భారతీయ జనతా మహిళా మోర్చా కార్యవర్గ సమావేశంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దొడ్డ అరుణ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ యొక్క పరిపాలనలో వారు చెప్పేది ఒక్కటి, చేసేది ఒక్కట్టి. మహిళలకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు . అర్యహులైన వారికి డబుల్ బెడ్ రూం ఇవ్వడం లో అవకతవకులు జరిగాయని, మహిళా విద్యార్థులు  చదువుతున్నాకాలేజీల్లో సరైన బాత్రూమ్ లు కూడా లేని పరిస్థితి ఉందని . తక్షణమే వాటిని ఏర్పాచెయ్యాలి అట్లాగే చిన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు, పౌష్టికాహారం ?అంగన్వాడి సెంటర్లో నుంచి అందేలా చూడాలని అన్నారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు వివరాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ వచ్చే 6 నెలలో చేయవలసిన కార్యక్రమాలు తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, విద్యాసాగర్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పువ్వాళ్ళ పద్మజ, దేవళ్ళ విజయ, జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి అనిత, రాష్ట్ర మహిళా మోర్చా లీగ సెల్ కన్వీనర్ కొలిపాక శ్రీదేవి, మండల అధ్యక్షురాళ్లు జ్యోతి, ఫణికుమారి, సుగుణ, తాటికొండ



రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ, రాష్ట్ర మహిళా మోర్చా ఇన్చార్జి విజయం లక్ష్మి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, జిల్లా మహిళా మోర్చా ఇన్చార్జి గ్యెంట్యాల సంధ్య మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. అర్బ న్ టౌన్ 6వ డివిజన్ నుంచి కొంత మంది మహిళలు పార్టీ లో జాయిన్ చేయడం జరిగిందని తెలిపారు.

# బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అధికార ప్రతినిధిగా సుగుణరావు..

## మంత్రి చేతులమీదుగా నియామక పత్రం అందుకున్న మేకల సుగుణరావు..

## ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తా..

## మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కి రుణపడిఉంటా: మేకల సుగుణరావు

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడిగా.. ఆనాడు తాను అందించిన సేవలకు గాను, బీసీ సంఘానికి ప్రతినిధిగా వ్యవహరిస్తున్న తనకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం నియోజకవర్గ అధికార ప్రతినిధిగా నియామకపత్రం అందజేయడం తన అదృష్టమని అందుకు మంత్రి అజయ్ కుమార్ కి ఆజన్మాంతం రుణపడి ఉంటానని మేకల సుగుణరావు అన్నారు... శ్రమించే వారికి డైనమిక్ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గుర్తించి పదవులు ఇవ్వడం జరుగుతుందని చెప్పడంలో తనకు వచ్చిన పదవులే తార్కానమని అభిప్రాయ వ్యక్తం చేశారు..



అడ్వకేట్‌గా, బీసీ సంఘాల ప్రతినిధిగా, బీఆర్ఎస్ నాయకుడిగా వ్యవహరిస్తున్న తనకు మరో పదవి వరించడంతో ఎంతో బాధ్యత పెరిగిందని, శక్తివంచన లేకుండా కృషి చేసి రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని,  ఈపదవిని అందించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు..  మేకల సుగుణరావు నియామకం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, కార్పొరేటర్లు కూరాకుల వలరాజు, నాగండ్ల కోటేశ్వరరావు, లక్ష్మీ ప్రసన్న బిచ్చాల తిరుమలరావులు శుభాకాంక్షలు తెలిపారు..



# హెవీ వెహికిల్ ఒక్కరోజు రిఫ్రెషర్ ట్రైనింగ్ ను రద్దు చేయాలి

### రవాణా శాఖ అధికారి తోట కిషన్ రావు కు వినతి పత్రం

(ఖమ్మం-విజయంన్యూస్)

ఖమ్మం నగరంలో బుధవారం ఆర్టీఓ ఆఫీస్  లో ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి తోట కిషన్ రావు కు ఖమ్మం జిల్లా ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ ( ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్-సీఐటీయు) ఖమ్మం జిల్లా కమిటి నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. హెవీ లైసెన్స్ రెన్వల్స్ ఒకరోజు ట్రైనింగ్ రద్దు చేయాలని , రెన్యువల్ కోసం రాష్ట్రంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయబడ్డ ట్రైనింగ్ సెంటర్ కు వెళ్లి ఒక రోజు ట్రైనింగ్ చేసి సర్టిఫికెట్ తీసుకొని రెన్యువల్ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవోను రద్దు చేయాలని లేదా ఆయా జిల్లాల్లో ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జిల్లా ఉపేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పై విక్రమ్, జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు, జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ రాందాస్, జిల్లా నాయకులు విజయ్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.